www.republichindustan.in
RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక




సంపుటి: 2 సంచిక: 124 | శనివారం 12 సెప్టెంబరు 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాథోడ్ రాజు | పేజీలు : 4 | వెల: రూ.2.00

## ద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన ప్రభుత్వం

### 2 డీఏలకు గ్రీన్,సిగ్నల్



**హైదరాబాద్ 11:** ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రెండు డీఏలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఉద్యోగ సంఘాలు పీఆర్?సీ నివేదిక సహా పలు సమస్యలను వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. అన్ని అంశాలపై ఆర్థిక శాఖ అధికారులతో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ నెల 18న ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశం నిర్వహించనున్నందున ఆరోజు ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.

# ఫాంహౌస్ లో కేసీఆర్ కుట్ర...

శాసనసభను సజావుగా సాగనివ్వకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఆయన ఫాంహౌ లోనే కుట్రలు పన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభాకార్యక్రమాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈరోజు నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశంలో ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సభలో అధికారులపై అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, సభాపతిని అత్యంత తీవ్ర పదజాలంతో దూషించారని, మహిళా అధికారుల ముందే టీషర్టులు విప్పి అభ్యంతరకరంగా నిరసన తెలపడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల దిగజారుడుతనానికి నిదర్శనమని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన దళితులు నడిచిన నెలను బీఆర్ఎస్ నేతలు శుద్ధి చేసిదళితులను ఘోరంగా అవమానించారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నుండి జరిగిన ఈ అవాంఛనీయ ఘటనలన్నింటిపై ప్రభుత్వం తరపున సమగ్ర విచారణకు ఆదేశించామని వెల్లడించారు. బీఆర్ఎస్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాజకీయంగా ఎదిగిన సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లాంటి



నాయకులు ఇప్పుడు అదే పార్టీకి నష్టం చేయాలని చూడటం దారుణమని సీఎం అన్నారు. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోయి ఉంటే వారు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా అని ప్రశ్నించారు. పోలీస్ సిబ్బందిలో కూడా కేటీఆర్కు తన రూపమే కనిపిస్తున్నట్టుందని, అందుకే అధికారులపై అంత ఆక్రోశంతో దాడులకు తెగబడుతున్నారని ఎద్దేవా చేశారు.

## అర్హులైన ప్రతి దివ్యాంగుడికి పింఛన్

### : మంత్రి సీతక్క



**హైదరాబాద్ 11:** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి దివ్యాంగుడికి పింఛన్ అందిస్తామని మంత్రి సీతక్క శాసనమండలిలో స్పష్టం చేశారు. ప్రస్తుతం 4,66,351 మంది పింఛన్లు పొందుతున్నారన్నారు. అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించామని, దరఖాస్తుల స్వీకరణకు సెప్టెంబర్ 15 వరకు అని తెలిపారు. 1,23,199 దరఖాస్తులు వెరిఫికేషన్ ప్రక్రియలో ఉన్నాయని, క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత అర్హులకు మంజూరు చేస్తామని చెప్పారు. తాత్కాలిక సర్టిఫికెట్లు ఇచ్చే విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. హార్ట్ పేషెంట్లకు కూడా పింఛన్లు అందిస్తున్నామని, అనర్హులకు మంజూరైన పింఛన్లను తొలగిస్తున్నామని పేర్కొన్నారు.

# వేల ఎకరాల భూములపై సీఎం కన్ను

### 22ఏ భూముల బాధితులతో కేటీఆర్


2వ పేజీలో...

**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తమ్ముడు.. లెట్స్ దూ కుమ్ముదు అన్న రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెట్టాపట్టాల్‌వేసుకుని రాష్ట్రాన్ని దోచేసుకుంటున్నారని ఆరోపించారు. కొండల్, తొండల్, అనకొండల్ అంటూ రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల కొండల్ రెడ్డి, పొంగులేటి వర్గీయులను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు పరాకాష్ఠకు చేరాయని, అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.తెలంగాణ రాకముందు రియల్ ఎస్టేట్ రంగానికి ఎలాంటి భరోసా లేదని, కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే నీరు, విద్యుత్ సమస్యలను తీర్చి భూముల విలువను ఊహించని స్థాయికి తీసుకెళ్లారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒకప్పుడు ఎకరం రూ.

# అటవీ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ఆయుధాల కోసం రూ.4.095 కోట్ల ప్రతిపాదనలు**

**ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది**

**1,516 ఉద్యోగాల భర్తీ- కొనసాగుతున్న ప్రక్రియ**

**అటవీ అమరవీరుల త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి: మంత్రి జూపల్లి కృష్ణారావు**

**అటవీ అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, వైరా ఎమ్మెల్యే బానోత్ రాందాస్ నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, పీసీసీఎఫ్ (ఊనీఈఈ) వినయకుమార్**


2వ పేజీలో...

**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో ప్రాణాలను పణంగా పెడుతున్న అటవీ సిబ్బంది భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అటవీ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని అటవీ సంరక్షణను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నెహ్రూ జూలాజికల్ పార్క్ స్మారక చిహ్నం వద్ద మంత్రి జూపల్లి కృష్ణారావు , అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, పీసీసీఎఫ్ (ఊనీఈఈ) వినయకుమార్, పీసీసీఎఫ్ (డెవలప్మెంట్) రత్నాకర్

# ఢిల్లీలో మోదీ-పుతిన్ 'కార్ డిప్లమసీ'...

**భారత్ మండపంలో ద్వైపాక్షిక చర్చల అనంతరం ప్రయాణం మళ్లీ అదే సీన్ ఎందుకంత స్పెషల్?**

**మోదీ పుతిన్ ఒకే కారులో ఇన్నోప్రామ్ ప్రదర్శనకు**

**బిష్కెక్లోనూ ఒకే కారులో వెళ్లిన ఇద్దరు నేతలు**

**టియాంజిన్ లోనూ ఇదే తరహా దృశ్యం**

**పుతిను ఢిల్లీలో ఘన స్వాగతం**


2వ పేజీలో...

**ఢీల్లీ 11:** భారత్-రష్యా స్నేహబంధానికి మరోసారి ఆసక్తికర దృశ్యం కనిపించింది. ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్ శుక్రవారం ఒకే కారులో ప్రయాణించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో ద్వైపాక్షిక చర్చలు ముగిసిన వెంటనే ఇద్దరు నేతలు కలిసి ఇన్నోప్రామ్ ఎగ్జిబిషన్ను సందర్శించేందుకు ఒకే కారులో వెళ్లారు.రెండు దేశాల పరిశ్రమలు, వాణిజ్య శాఖలు కలిసి ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నాయి. మోదీ, పుతిన్ ఒకే కారులో ప్రయాణించడం ఇదే తొలిసారి కాదు.

## పురపాలక పాలనలో ట్రాన్స్ జెండర్లు.. అసెంబ్లీలో కీలక

# బిల్లుకు ఆమోదం...

**మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్ జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం**

**తెలంగాణ మున్సిపాలిటీల చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం**

**హైదరాబాద్ వెలుపల 9 కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్ జెండర్కు ప్రాతినిధ్యం**

**ప్రజా జీవితంలో భాగస్వామ్యం కల్పించడమే లక్ష్యమన్న ప్రభుత్వం**

**బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, సీపీఐ సభ్యులు**


2వ పేజీలో...

**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** తెలంగాణ ప్రభుత్వం మరో చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మున్సి సల్ కార్పొరేషన్లలో ట్రాన్స్ జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించే బిల్లుకు శాసనసభ శుక్రవారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో పురపాలక పరి పాలనలో, విధాన నిర్ణయాల్లో ట్రాన్సె జెండర్ల భాగస్వామ్యానికి మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు 'తెలంగాణ మున్సిపాలిటీల (నాలుగో సవరణ) బిల్లు, 2026 ను సభలో ప్రవేశపెట్టారు. 2019 నాటి తెలంగాణ మున్సిపాలిటీల చట్టానికి ఈ బిల్లు సవరణలు ప్రతిపాదిస్తుంది. దీని ప్రకారం, హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) వెలుపల ఉన్న తొమ్మిది మున్సిపల్ కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్ జెండరు రామినేటెడ్ సభ్యునిగా కో-ఆప్ట్ చేసుకునే అవకాశం కలుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగానే ఈ సంస్కరణలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లుకు బిజేపీ, సీపీఐ సహా ఇతర పక్షాల సభ్యులు మద్దతు ప్రకటించగా. అనంతరం సభ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది.

## ఖైరతాబాద్ మహాగణపతి తొలిపూజా కార్యక్రమానికి

# రాష్ట్ర గవర్నర్ కు ఆహ్వానం

**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** ఖైరతాబాద్ మహాగణపతి తొలిపూజా కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు ఆహ్వాన పత్రికనుఅందజేశారు. మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటి, శ్రీ గణేష్ ఉత్సవ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో గవర్నర్ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. వినాయక చవితి



రోజు ఉదయం 11 గంటలకు తొలిపూజకు దంపతులతో కలిసి హాజరుకావాలని కొరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎన్.అశోక్ బాక్సర్, ఎం. మహేందర్బాబు, ఎం. మహేష్ యాదవ్, ఎస్. రాజ్కుమార్, సందీప్రిజ్ తదితరులు ఉన్నారు.

# 22ఏ అనేది పొరపాటు కాదు..

## కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గం: హరీశ్ రావు

**రేవంత్ రెడ్డి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారన్న హరీశ్**

**మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్**

**సామాన్యుల ఆస్తులను 22ఏ నుంచి తొలగించాలన్న హరీశ్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** తెలంగాణలో నిషేధిత భూముల జాబితా 22ఏ వివాదం పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేమత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధుమెత్తారు. 22ఏ జాబితాలో థములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆరోపించారు. తెలంగాణ భవన్లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి' పడుతోందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారని, .

2వ పేజీలో...

# అటవీ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి...

జోహరి, టీజీఎఫ్డీసీ- వీసీ అండ్ ఎండీ సునీతా భగవత్, ఇతర అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు. వన్య ప్రాణుల వేట కోసం అమర్చిన విద్యుత్ వైర్లు తగిలి మరణించిన చెరువుసింగారం వెస్ట్ బీట్ ఆఫీసర్ బానోత్ నవీన్ కుటుంబానికి రూ. 30 లక్షల చెక్కును అందించారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. అటవీ రక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. అటవీ నేరాలు, కలప అక్రమ రవాణా, అటవీ ఆక్రమణలు, వన్యప్రాణుల వేటను అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో నిరంతర చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. అటవీశాఖను బలోపేతం చేయడానికి 1,393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు (ఎఫ్‌బీవోలు), 15 ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు (ఎఫ్ఆర్‌వోలు), 18 అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (ఏసీఎఫ్‌లు), ఇతర కేటగిరీల్లో కలిపి మొత్తం 1,516 ఉద్యోగాల నియామకాలకు ప్రభుత్వం అనుమతిచ్చిందని తెలిపారు. భర్తీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. 2014 నుంచి జూలై 2026 వరకు 1,06,685 ఓఆర్ (ాటటవనిఇావ ఖీవజూనీతీబి) కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వీటిలో రూ.55.99 కోట్ల విలువైన కలపకు సంబంధించిన కేసులు ఉన్నాయని, రూ.160.75 కోట్ల కంపౌండింగ్ ఫీజు వసూలు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసులకు సంబంధించి 19,482 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అదనంగా 31,523 యూడీఓఆర్ (జనిటవబివఇబివట ఈనీతీవబబి ాటటవనిఇావ ఖీవజూనీతీబి) కేసులు నమోదు చేసి, రూ.70.72 కోట్ల విలువైన కలపను స్వాధీనం చేసుకుని కలప డిపోలకు తరలించినట్లు తెలిపారు. 11,824 అటవీ ఆక్రమణ కేసులు కూడా నమోదయ్యాయని వెల్లడించారు.

# వేల ఎకరాల భూములపై సీఎం కన్ను

5 లక్షలు ఉన్న భూమి కేసీఆర్ హయాంలో రూ. 50 లక్షలకు పెరిగిందని, దీంతో ప్రజలు భూమిపై పెట్టుబడులు పెట్టేందుకు ధైర్యంగా ముందుకు వచ్చారని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో భూమి కనిపిస్తే బుక్క పెట్టు.. జాగా కనిపిస్తే పాగా వేయ్ అనే చందంగా దందాలు నడుస్తున్నాయని విమర్శించారు. గాంధీల పేరు చెప్పుకుని రాష్ట్రాన్ని ఏలుతున్న లీడర్లు గజదొంగల్లా మారారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారికంగా ఒక రెవెన్యూ వ్యవస్థ ఉంటే.. తెరవెనుక అదృశ్య శక్తులతో కూడిన మరో సమాంతర రెవెన్యూ సామ్రాజ్యం నడుస్తోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. ఫైళ్లు ఎవరి ఆదేశాల మేరకు కదులుతున్నాయో, అసైన్డ్ భూములు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. లగచర్లలో తమ అల్లుడికి భూములు కట్టబెట్టడానికి గిరిజనుల పొలాలను గుంజుకున్నారని, హైదరాబాద్ చుట్టూ ఉన్న రూ. వేల కోట్ల విలువైన 10 వేల ఎకరాల భూములపై సీఎం రేవంత్ రెడ్డి కన్ను పడిందని విమర్శించారు. మూసీ ముసుగులోనూ, ఫ్యూచర్ సిటీ పేరుతోనూ పెద్ద ఎత్తున రియల్ దందాకు తెరలేపారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కొంగరకలాన్‌కు ఫాక్స్‌కాన్ వంటి దిగ్గజ కంపెనీ తెచ్చి ప్రాంతపు రూపురేఖలు మార్చితే, రేవంత్ రెడ్డి మాత్రం రూ. 200 కోట్ల విలువైన భూమిని తన తమ్ముడికి చెందిన కంపెనీకి కేవలం రూ. 7 కోట్లకే అడ్డికి పావుశేరు లెక్కన కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. రూ. 1,000 కోట్ల మాయాజాలానికి తెరతీసి కొంగరకలాన్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందన్నారు. భూములు ఇచ్చేందుకు నిరాకరించిన సామాన్యుల స్థలాలను ఉద్దేశపూర్వకంగానే నిషేధిత జాబితా అయిన 22ఏ కింద పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. గతంలో ధరణి పోర్టల్‌లో బయోమెట్రిక్ వేలిముద్ర పడితే తప్ప అంగుళం భూమి కూడా మారేది కాదని, కానీ నేటి కాంగ్రెస్ భూభారతి అవతారంలో భూముల గోల్‌మాల్‌ను యథేచ్ఛగా నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం కాకముందు రేవంత్ రెడ్డి ఆర్టీఐని అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిల్ చేసి బతికేవారని, అలాంటి వ్యక్తి ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రి అయ్యారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఒక ముఠాను ఏర్పాటు చేసి, వారి కనుసన్నల్లో 22ఏ భూ దందా నడిపిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం తెచ్చే ప్రతి స్కీం వెనుక ఒక స్కాం ఉందని, హిల్ట్ పాలసీ, మూసీ రివర్‌ఫ్రంట్, ఫ్యూచర్ సిటీ పేర్లతో వేల ఎకరాల భూములను కాజేసేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఫార్మాసిటీని రద్దు చేసి భూదందాలకు తెరలేపారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో ఫాక్స్‌కాన్ వచ్చిన కొంగరకలాన్ భూములపై రేవంత్ కన్ను పడిందని, అక్కడ రూ.వెయ్యి కోట్ల కుంభకోణానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. ధరణి పోర్టల్‌లో వేలిముద్ర లేకుండా ఇంచు భూమి కూడా మార్చలేరని, కానీ ఇప్పుడు భూభారతితో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరుగుతోందని విమర్శించారు. భూములను కాపాడాల్సిన కాపలాదారులే కబ్జాదారులుగా మారారని అన్నారు. దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో భూదోపిడీ జరుగుతోందని, ఈ వ్యవహారాలతో రేవంత్ రెడ్డి త్వరలోనే రాజీనామా చేయాల్సి వస్తుందని కేటీఆర్ జోస్యం చెప్పారు. మరో రెండేళ్లలో కేసీఆర్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సెక్షన్ 22ఏ ఆధారంగా ఓ ముఠాను ఏర్పాటు చేసుకుని అమాయక ప్రజల ఆస్తులను గుంజుకుంటున్న ఈ కుంభకోణంపై ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధితుల తరఫున బీఆర్ఎస్ పోరాడుతుందని, ప్రభుత్వం చేస్తున్న ఈ అక్రమాలపై న్యాయపరంగా, ప్రజాక్షేత్రంలోనూ నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఢిల్లీలో మోదీ-పుతిన్ 'కార్ డిప్లమసీ'...

మొదటిపేజీ తరువాయి.

ఆగస్టు 31న కిర్గిస్థాన్లోని బిష్కెక్లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సు సందర్భంగా కూడా ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. ద్వైపాక్షిక చర్చల తర్వాత ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి కలిసి వెళ్లారు. గత ఏడాది చైనాలోని టియాంజిన్లో జరిగిన ఎస్సీవో సదస్సు సమయంలోనూ మోదీ, పుతిన్ ఒకే కారులో ద్వైపాక్షిక భేటీ వేదికకు వెళ్లారు. దీంతో ఈ విధానాన్ని విశ్లేషకులు 'మోదీ కార్ డిప్లమసీ'గా అభివర్ణిస్తున్నారు. సోషల్ మీడియాలోనూ ఈ దృశ్యాలు పెద్ద చర్చకు దారితీశాయి. ఢిల్లీలో జరిగిన భేటీలో మోదీ.. పుతిన్కు రష్యన్ భాషలోకి అనువదించిన 'తిరుక్కురళ్' పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చారు. తమిళ కవి, తత్వవేత్త తిరువళ్లువర్ రచించిన ఈ గ్రంథంలో 1,330 కురళ్లు ఉన్నాయి. నీతి, సంపద, ప్రేమ వంటి అంశాలపై ఇందులో బోధనలు ఉన్నాయి. పుస్తకాన్ని రష్యన్ కి అనువదించారు. భేటీకి ముందు మోదీ, పుతిన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ ఏడాదిలో ఇద్దరు నేతలు కలుసుకోవడం ఇది రెండోసారి. ఆగస్టు 31న బిష్కెక్లో జరిగిన ఎస్సీవో సదస్సు సందర్భంగా తొలిసారి భేటీ అయ్యారు. 18వ బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో పుతిన్ శుక్రవారం ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఆయనకు స్వాగతం పలికారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో భారత్ మండపంలో బ్రిక్స్ సదస్సు జరగనుంది. భారత్ బ్రిక్స్ అధ్యక్షతకు 'బిల్డింగ్ ఫర్ రెసిలియెన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అనే థీమ్ను ఎంచుకుంది.

## ఫాంహౌస్ లో కేసీఆర్ కుట్ర...

మొదటిపేజీ తరువాయి

పాలనాపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా, చేపట్టిన సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం వివరించారు. చారిత్రక భవనంలో శాసన మండలిని పునఃప్రారంభించుకోవడమే కాకుండా, అసెంబ్లీలోని సెంట్రల్ హాల్ను ప్రారంభించి మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్గా నిలిచిందని, కేంద్రం చేపట్టబోయే జనాభా లెక్కల్లోనూ ఈ తెలంగాణ నమూనాను అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో 'ఎస్ఐఆర్' పేరుతో లక్షలాది ఓట్లను తొలగించే పెద్ద కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వయోజనుల జనాభా 103 కోట్లుగా ఉంటే, ఓటర్ల జాబితాలో మాత్రం కేవలం 88 కోట్లే చూపిస్తున్నారని, అంటే దాదాపు 15 కోట్ల ఓట్లు గల్లంతయ్యాయని వివరించారు. ఎమ్మెల్యేగా మళ్లీ గెలవాలనుకునే ప్రతీ ఒక్కరూ తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కు పరిరక్షణను అత్యంత తీవ్రంగా పరిగణించాలని నిర్దేశించారు. శాసనసభ చర్చల్లో క్రమం తప్పకుండా పాల్గొనాలని, హాజరు శాతాన్ని కాపాడుకుంటూ స్థానిక సమస్యలను సభదృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యేలకు సూచించారు.

# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

### నారాయణరావుపేట సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ధర్నా



**సిద్దిపేట 11:** వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణరావుపేట మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటం, నాణ్యమైన విద్యుత్ అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల పంటలకు నీరందించడంలో ఇబ్బందులు ఏర్పడి, పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి. వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలి అంటూ నినాదాలు చేశారు. విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రైతుల ప్రతినిధులు నారాయణరావుపేట విద్యుత్ శాఖ ఏఈ గారిని కలిసి తమ సమస్యలను వివరించి, 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ మెమొరండం సమర్పించారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, విద్యుత్ సరఫరా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వ్యవసాయానికి అవసరమైన మేరకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని, సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతుల తరఫున మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, రైతు నాయకులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులను అరికట్టాలి



**పెద్దపల్లిప్రతినిధి,11:** దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దకల్వలో ప్లాట్ కొనుగోలు చేసేందుకు వెళ్లిన తనను కులం పేరుతో దూషించి, చంపుతామని చెలుకల శ్రీనివాస్, ఐలయ్య, మనోజ్ బెదిరించారని బాధితుడు కుక్క కనకరాజు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఐక్యవేదిక నాయకులు బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టర్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాధితుడి ఫిర్యాదుపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని పోలీసు యంత్రాంగాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో కుక్క శ్రావణ్ కుమార్, కుక్క అశోక్, బొంకూరి నరేందర్, మామిడిపల్లి బాపయ్య, నంబయ్య, సతీష్, రామిళ్ల శారద, కల్లపెల్లి అశోక్, మోదుంపెల్లి శ్రావణ్, నూనె వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన విజ్ఞానాన్ని గుర్తించి భద్రపరచాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



కరీంనగర్ సెప్టెంబర్ 11: జ్ఞాన్ భారతం మిషన్‌లో భాగంగా జిల్లాలోని ప్రాచీన తాళపత్రాలు, గ్రంథాలు, శాసనాలు, పురాతన రచనలను గుర్తించి సేకరించి డిజిటలైజ్ చేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్‌లో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంస్కృతం, తెలుగు, ఉర్దూ, అరబిక్, పర్షియన్ తదితర భాషల్లోని పురాతన గ్రంథాలు, లోహాలు, రాతి శాసనాలను గుర్తించాలని సూచించారు. ప్రజలు తమ వద్ద ఉన్న ఇలాంటి అమూల్యమైన సమాచారాన్ని 9640967943కు తెలియజేయాలని కోరారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి స్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం



**హుజురాబాద్ సెప్టెంబర్ 11:** నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల రాక్షస కాండ నుండి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక దినమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, ఘనంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం డిమాండ్ చేశారు. హుజురాబాద్,దర్శిని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సాయిని మల్లేశం మాట్లాడుతూ.. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నాటి నిజాం నవాబు దుర్మార్గపు పాలన కారణంగా తెలంగాణ ప్రాంత ప్రజలు మరో 13 నెలల పాటు బానిసత్వంలోనే మగ్గిపోయారన్నారు. వేలాది మంది అమరవీరుల త్యాగాలు, సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢ సంకల్పంతో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని గుర్తుచేశారు. గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించకుండా తెలంగాణ చరిత్రను విస్మరించాయని మండిపడ్డారు. ముఖ్యంగా నేడు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'ప్రజా పాలన దినోత్సవం' పేరుతోసెప్టెంబర్ 17ను 'విమోచన దినోత్సవం' గా కాకుండా ప్రజా పాలన దినోత్సవంగా రాజకీయ డ్రామాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. కర్ణాటక, మహారాష్ట్రల మాదిరిగానే తెలంగాణలోనూ సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం'గా జరపాలని బీజేపీ గట్టిగా డిమాండ్ చేస్తూ వస్తుందని, మరోవైపు కేంద్ర ప్రభుత్వం మాత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రతి ఏటా అధికారికంగా 'హైదరాబాద్ విమోచన దినోత్సవం' వేడుకలను నిర్వహిస్తుందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న స్ఫూర్తితో, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని అధికారిక పండగగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సెప్టెంబర్ 17న హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంతో పాటు జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ చారిత్రక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కనుమల గణపతి,బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం మండల అధ్యక్షులు తూర్పాటి రాజు పారుపల్లి కొండల్ రెడ్డి కొలగాని రాజు దొంతరవేణి రమేష్ ర్యాకం శ్రీనివాస్ కౌన్సిలర్లు కొలుగురి సుమలత శీలం శ్రీనివాస్ సర్పంచులు ఉప్పు మహేష్, కుమార్ బిజెపి సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి గంగిశెట్టి రాజు స్థానిక బీజేపీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ అనేది పొరపాటు కాదు..

## కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గం: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై కన్నేశారని హరీశ్ రావు ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారానికి ఫోన్ చేస్తే చాలని ప్రచారం చేసుకున్నారని, కానీ నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసినా బాధితులకు ఎలాంటి పరిష్కారం దొరకడం లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్న ప్రభుత్వం... బడా బాబులు నిర్మించిన అక్రమ నివాసాల జోలికి మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. 2ఏ నిషేధిత జాబితా నుంచి ముఖ్యమంత్రి నివాసాన్ని తొలగించినప్పుడు, అదే జాబితాలో ఉన్న సామాన్య ప్రజల నివాసాలను, భూములను ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. తక్షణమే పేదల, సామాన్యుల ఆస్తులను 22ఏ జాబితా నుంచి తొలగించాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ నాయకులు పోరాటం చేస్తుందన్నారు.

# వినాయక ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి11:** వినాయక చవితి ఉత్సవాలు, శోభాయాత్ర, విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాళేశ్వరం, ఘన్‌పూర్ చెరువుల వద్ద నిమజ్జనానికి అవసరమైన క్రేన్లు, లైటింగ్, జనరేటర్లు, నైపుణ్యం కలిగిన ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. కాళేశ్వరంలో 500కు పైగా విగ్రహాల నిమజ్జనం 2 రోజుల పాటు కొనసాగే అవకాశం ఉన్నందున మూడు భారీ క్రేన్లు, నిరంతర లైటింగ్ టవర్లు, జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. శోభాయాత్ర సాగే ప్రధాన రహదారులపై గుంతలను వెంటనే పూడ్చి రహదారులను సురక్షితంగా తీర్చిదిద్దాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. 10 అడుగులకు మించి ఎత్తున్న విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖకు సూచించారు. గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా, కనెక్షన్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, మండపాల వద్ద 24 గంటల పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మండపాల నిర్వాహకుల వివరాలను ప్రోఫార్మాలో నమోదు చేయించడంతో పాటు ప్రతి మండపం వద్ద సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనం రోజున వైన్‌షాపులు, బార్లు, కల్లు దుకాణాలు మూసివేసేలా ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులకు సూచించారు. నిరంతర బ్లీచింగ్, తగిన లైటింగ్, మైక్ సిస్టమ్, తాత్కాలిక వేదికలు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డివిజనల్ పంచాయతి అధికారి మల్లికార్జున రెడ్డి, ఇరిగేషన్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ఎక్సైజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

R. HINDUSTAN రిపబ్లిక్ హిందుస్థాన్ తెలుగు దినపత్రిక

# భూ రికార్డుల నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 11:** జిల్లాలో భూ రికార్డుల నవీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జి.పి.ఓ., ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్‌లతో నెన్నెల మండలంలోని చిన్న వెంకటాపూర్, పుప్పాలవానిపేట గ్రామాలలో భూ రికార్డుల నవీకరణకు సంబంధించి చేపడుతున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ల్యాండ్ రిజిస్టర్ పూర్తి చేయడం, కొరిలేషన్ స్టేట్‌మెంట్ తయారీ, ల్యాండ్ పార్సెల్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. భూ రికార్డుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, భూ రికార్డుల ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పంద ప్రాతిపదికన వైద్య సిబ్బంది భర్తీకి చర్యలు

**అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్**



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 11:** జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, (రెవెన్యూ) ఎం. డేవిడ్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీ పోస్టుల భర్తీకి వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ల పోస్టులను ఏడాది కాలపరిమితికి ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య, శిక్షణ అందించడంతో పాటు, అనుబంధ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య బోధనా సిబ్బందిని సమకూర్చనున్నట్లు వివరించారు. వైద్య విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు, ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్లు తెలిపారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ప్రత్యేక చర్యలు

**ఎస్ఈ ఉత్తమ్ జాడే**



**,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 11:** ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్, లోడ్ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించేందుకు విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) ఉత్తమ్ జాడే శుక్రవారం 132/33 కేవీ ఆసిఫాబాద్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లోని కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన ఎస్ఈ, వివిధ ఫీడర్ల వారీగా విద్యుత్ లోడ్ పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీక్ అవర్స్‌లో నమోదవుతున్న విద్యుత్ డిమాండ్, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు, వాటి సామర్థ్యం తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. సబ్‌స్టేషన్‌లో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. రానున్న రోజుల్లో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో లోడ్ బ్యాలెన్సింగ్, గ్రిడ్ భద్రత, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేయాలని స్థానిక ఇంజనీరింగ్ సిబ్బందికి ఎస్ఈ సూచించారు. సమస్యలు తలెత్తినప్పుడు తక్షణమే స్పందించి సరఫరాను పునరుద్ధరించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ తనిఖీలో దుస్సా శ్రీనివాస్ పాటు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సబ్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణలో అటవీ అధికారుల పాత్ర కీలకమైనది

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 11:** అడవులను రక్షించి పర్యావరణాన్ని కాపాడడంలో అటవీశాఖ అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం గాంధారి వనం ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అడవి అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమానికి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శాంతారామ్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి హాజరై అటవీ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం అటవీ ప్రాంతంపై పడుతుందని, ఈ క్రమంలో అడవులు, పర్యావరణాన్ని కాపాడడంలో అటవీశాఖ అధికారులు విశిష్ట కృషి చేస్తారని తెలిపారు. ఆదివాసి గిరిజనుల హక్కులను కాపాడుతూనే అటవీ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అడవులను రక్షించడం ద్వారా భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించడం జరుగుతుందని, తద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అందించినట్లు అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా అటవీ అధికారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అటవీశాఖ అధికారులు, సిబ్బంది సైతం రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి జిల్లా కలెక్టర్ ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణలో అటవీ అధికారుల పాత్ర కీలకమైనది

**జిల్లా కలెక్టర్ కె.హారిత**



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 11:** అడవులను రక్షించి పర్యావరణాన్ని కాపాడడంలో అటవీశాఖ అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం గాంధారి వనం ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమానికి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శాంతారామ్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి హాజరై అటవీ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం అటవీ ప్రాంతంపై పడుతుందని, ఈ క్రమంలో అడవులు, పర్యావరణాన్ని కాపాడడంలో అటవీశాఖ అధికారులు విశిష్ట కృషి చేస్తారని తెలిపారు. ఆదివాసి గిరిజనుల హక్కులను కాపాడుతూనే అటవీ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అడవులను రక్షించడం ద్వారా భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించడం జరుగుతుందని, తద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అందించినట్లు అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా అటవీ అధికారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అటవీశాఖ అధికారులు, సిబ్బంది సైతం రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి జిల్లా కలెక్టర్ ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోట దుర్గరాజ్

**మర్యాదపూర్వకంగా సన్మానించిన జువ్వాడి నరసింగా రావు**



మెట్ పల్లి ,సెప్టెంబర్ 11: ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోట దుర్గరాజ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జువ్వాడి భవన్ లో శుక్రవారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా సన్మానించారు. అనంతరం జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ, కోట దుర్గారాజ్ యువ నాయకుడుగా పార్టీని మరింత బలోపేతం చేయాలని, ఉన్నత స్థానంలో ఉండాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్ రావు, వెంకట్ రెడ్డి, అందే మారుతి, శ్రీనివాస్ రావు, ప్రవీణ్ కుమార్, పుప్పాల నగేష్, గంగారెడ్డి, జగన్, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కృషితోనే విద్యారంగంలో జిల్లా ముందంజ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 11:** ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు వి.చంద్రయ్య, వి.రాములు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ లతో కలిసి హాజరై డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెరగడంలో ఉపాధ్యాయుల కృషి కీలకమని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులలో నమ్మకం పెంపొందించేందుకు ఉపాధ్యాయుల అంకితభావం ప్రధాన కారణమని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థుల నమోదును మరింత పెంచడంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు, బోధనలో నాణ్యతను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల లెర్నింగ్ ఔట్‌కమ్‌ను పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయ వృత్తిలో కీలకమైన బాధ్యత అని తెలిపారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ అదే లక్షణాలను విద్యార్థులలో పెంపొందించాలని, విభిన్న బోధనా పద్ధతులను అనుసరించాలని సూచించారు. సాంకేతికత ఆధారంగా ప్రతి ఒక్కరికీ నేర్చుకునే అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలలో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, వసతి తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని, పోషక విలువలతో కూడిన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ అందించామని, ఎప్పటికప్పుడు నూతన విద్యా విధానాలను, సాంకేతికతను నేర్చుకుంటూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి విమర్శలు వచ్చినా వాటిని నిర్మాణాత్మకంగా స్వీకరించి విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడేలా పని చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా విద్యార్థుల నమోదు, ఉత్తీర్ణతలో ముందు వరుసలో ఉండటం ఉపాధ్యాయ వర్గానికే గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనలో, పాఠశాలల అభివృద్ధిలో తమ వంతు పాత్ర, అనుభవాలను వివరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 27 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఎన్రోల్మెంట్ సాధించిన 20 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవార్డులు, ఎన్.ఎం.ఎం.ఎస్. ద్వారా అధిక సంఖ్యలో స్కాలర్‌షిప్‌లు సాధించిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఎస్.ఎస్.సి. ఎన్రోల్మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లా కలెక్టర్‌ను అధికారులు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంటువ్యాధులుదరిచేరొద్దు... ‘జాగేయ్ మాతరి.. జాగేయ్’




**తిర్యాణి 11:** పల్లెకు ఎలాంటి అంటువ్యాధులు సోకకుండా.. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ఆదివాసీలు సంప్రదాయ పూజలు నిర్వహించారు. పొలాల అమావాస్య సందర్భంగా మండలంలోని ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో శుక్రవారం తెల్లవారుజామున ‘జాగేయ్ మాతరి.. జాగేయ్’ అంటూ గ్రామస్తులు వెదురు కర్రలు చేతబట్టి గ్రామ శివారుకు చేరుకున్నారు. ఆదివాసీ ఆచారాల ప్రకారం దేవతకు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలకు ఎలాంటి అనారోగ్యాలు, ఆపదలు రాకుండా కాపాడాలని వేడుకున్నారు. అనంతరం గ్రామస్తులంతా కలిసి సామూహిక భోజనాలు చేశారు. పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఈ ఆచారాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ తమ విశ్వాసాలను, సంప్రదాయాలను కాపాడుకుంటున్నారు.

R. HINDUSTAN
రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక
RNI REG.NO. TELTEL/2021/83468



# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును ఖండిస్తున్నాం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం శంకరరావు**
**సిర్పూర్(యు)లో నేడు భారీ నిరసన**



**సిర్పూర్(యు) 11:** అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం శంకరరావు తెలిపారు. అసెంబ్లీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం, స్పీకర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం, మహిళా పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో ఆందోళన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, డీసీసీ కార్యవర్గ సభ్యులు, బీఎల్ఏలు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యవర్గ సభ్యులు సుద్దాల శ్రీనివాస్, పాములవాడ సర్పంచ్ అంబ రావు,సిర్పూర్ (యు) ఉప సర్పంచ్ రాము, మాజీ ఎంపీపీ దౌలత్‌రావు, మైనార్టీ నాయకులు షేక్ అరిఫ్,వెూతీరాం, నాగోరావు, గోడం శ్రీనివాస్,దేవీదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**22-ఏ ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి**
**తహసీల్దార్లతో సమీక్షలో కలెక్టర్ భవేష్ మిశ్రా**



నిజామాబాద్ సెప్టెంబర్ 11 : ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, పక్కాగా మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా విచారణ నిర్వహించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ, వాటి పంపిణీ, విచారణ ప్రక్రియపై ఒక్కో మండలం వారీగా సమీక్షించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎన్నికల సంఘం గడువు పొడిగించిన నేపథ్యంలో ఈ వెసులుబాటును వినియోగించుకుని నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని అన్నారు. నోటీసుల విచారణ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి కేసుకు సంబంధించిన ధ్రువపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ముందుకెళ్లాలని అన్నారు.క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రతిరోజూ బీఎల్ఓలు, సూపర్వైజర్ల పనితీరును పర్యవేక్షించాలని తహసీల్దార్లకు సూచించారు. పెండింగ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మిగిలిన నోటీసుల పంపిణీని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వేరే ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు ఉంటే, అలాంటి వారు ఫారం - 8 సమర్పించేలా చూడాలన్నారు. చివరి నిమిషంలో హడావుడి పడకుండా గడువు కంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేసేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా, 22-ఏ నిషేధిత భూములకు సంబంధించి ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, అర్జీలపై సత్వరమే స్పందించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. దరఖాస్తుదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకూడదని అన్నారు. భూభారతి చట్టం మార్గదర్శకాలను పాటిస్తూ, రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్జీలను వెంటదివెంట పరిష్కరించాలని హితవు పలికారు. అర్జీల పరిష్కారంలో జాప్యం వల్ల దరఖాస్తుదారులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉత్పన్నం కాకూడదని అన్నారు. ఈ విషయంలో అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తే ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఆర్ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని జయించి వైద్య విద్య వైపు

**నీట్‌లో ఎస్టీ కేటగిరీలో 329వ ర్యాంక్.. కల్యాణికి రూ.5 వేల సాయం**



**సిర్పూర్(యు),లింగాపూర్ సెప్టెంబరు 11:** పేదరికాన్ని ఎదుర్కొంటూనే పట్టుదలతో చదివి నీట్‌లో ప్రతిభ చూపిన గిరిజన విద్యార్థిని రాథోడ్ కల్యాణికి రెహమాన్ ఫౌండేషన్ అండగా నిలిచింది. మండలంలోని మోతీపటార్ గ్రామానికి చెందిన కల్యాణి నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించగా.. వైద్య విద్యను కొనసాగించేందుకు శుక్రవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన కల్యాణి తండ్రి శ్యాంరావు మూడేళ్ల క్రితమే మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుకున్నారు. ప్రత్యేక కోచింగ్ లేకుండానే వ్యవసాయ పనులకు వెళ్తూ.. యూట్యూబ్‌లో పాఠాలు వింటూ నీట్‌కు సన్నద్ధమయ్యారు. తాజాగా వెలువడిన నీట్ ఫలితాల్లో ఎస్టీ కేటగిరీలో 329వ ర్యాంక్ సాధించి వైద్య విద్యలో అడుగుపెట్టారు. కల్యాణి కుటుంబ ఆర్థిక పరిస్థితిని రెహమాన్ ఫౌండేషన్ సభ్యుడు జాటోత్ దవిత్ కుమార్ గుర్తించి చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి రూ.5 వేల సాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జాధవ్ అశోక్, జాటోత్ దవిత్ కుమార్ చేతుల మీదుగా గ్రామ పెద్దల సమక్షంలో కల్యాణికి ఆర్థిక సహాయం అందజేశారు. ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత విద్యకు దూరమవుతున్న పేద విద్యార్థులకు అండగా నిలవడమే ఫౌండేషన్ లక్ష్యమని జాధవ్ అశోక్, జాటోత్ దవిత్ కుమార్ తెలిపారు. కల్యాణి ఉన్నత చదువులు పూర్తి చేసి మంచి వైద్యురాలిగా ఎదగాలని ఫౌండేషన్ చైర్మన్ ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ పేద విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సామాజిక సేవకులు జాధవ్ నవీన్, జాధవ్ రంజిత్, గ్రామస్తులు రాథోడ్ సుభాష్, రాథోడ్ విజేష్, రాథోడ్ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

**నాణ్యమైన దర్యాప్తుతో నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు**
**ఎస్పీ నితికా పంత్**



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 11:** పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని కుమురం భీమ్ ఆసిఫాబాద్ ఎస్పీ నితికా పంత్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. శుక్రవారం పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో కేసుల పురోగతిని సమీక్షించారు.రానున్న పండుగల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ గస్తీ పెంచి, డయల్ 112కు వచ్చే కాల్స్‌కు వేగంగా స్పందించాలని సూచించారు. గంజాయి, మట్కా జూదం, బెట్టింగ్‌పై ప్రత్యేక నిఘా పెట్టాలని, మహిళలు, చిన్నారులపై నేరాలు, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని, ఆధునిక సాంకేతికతతో చోరీ కేసుల్లో సొత్తును రికవరీ చేసి బాధితులకు అందించాలని సూచించారు. ప్రమాద ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించి చర్యలు చేపట్టాలని, డ్రంకెన్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్‌పై తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటించాలన్నారు. సమావేశంలో డీఎస్పీలు అశోక్, వాహీదుద్దీన్,సిఐలు, ఎస్సైలు , ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దాష్టీకం

**జాతీయ మహిళా కమిషన్‌ను ఆశ్రయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 11:** అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు అసభ్యంగా, అమానవీయంగా వ్యవహరించారంటూ బీఆర్ఎస్ నేతలు జాతీయ మహిళా కమిషన్‌ను ఆశ్రయించారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మితో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు విజయ కిషోర్ రహత్కర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో తమపై జరిగిన దాడి, పోలీసులు వ్యవహరించిన తీరును ఆమె దృష్టికి తీసుకెళ్లారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. మహిళా ప్రజాప్రతినిధుల హక్కులు, గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను సైతం బీఆర్ఎస్ నేతలు కలిసి ఘటన వివరాలను వెల్లడించారు. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడి, పోలీసుల వ్యవహారశైలిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# "జీవన రాగం" నిర్లక్ష్యపు లోకంలో నిండైన ప్రశాంతత

మనిషి మనీ మాయలో పడి
తోటి మనిషిని మరి చాడు
స్వార్థపు రంగులేసుకొని
బంధాలను మరిచాడు
నటనల లోకంలో నిజాయితీకి
తావులేదు నమ్మకం మార్కెట్లో
అమ్మకమైంది
ఆర్థిక బంధాలే సమాజాన్ని
శాసిస్తున్నాయి
కరిగిపోయే విలువల ముందు
కన్నీటికి విలువ లేదు
కలిసి ఉండే కుటుంబాలు
కనుమరుగై పోతుంటే
సుఖ దుఃఖాలు పంచుకునే
స్నేహానికి అర్థం మారి
స్వార్థపు అవసరాలకైహద్దులు
దాటుతూ వంచనల వలలో
చిక్కుకొని ఇల్లుగుల్ల చేసుకునే
సంఘటనలు సమాజానికి
సవాలుగా నిలిచాయి
కాలాన్ని వృథా చేస్తూ డ్రగ్స్
మత్తు గుప్పిట్లో యువత
దారి తప్పి హత్యలకు
ఆత్మహత్యలకు పాల్పడే
దుష్ట సంస్కృతి పెట్రేగిపోతుంది
నైతిక విలువలు సామాజిక
కట్టుబాట్లు పూర్తిగా మరిచిపోయి
ఇంటిని దిద్దే మహిళా లోకం
ఓర్పును కోల్పోతుంది
సహజీవనం పేరున పవిత్రమైన
భార్యాభర్తల వ్యవస్థ అపనమ్మకం
వ్యక్తిగత విలాసాల విషయంలో
చిక్కుకొని ఒకరికి ఒకరు రక్షణగా
ఉండాల్సిన భార్యాభర్తలు
హత్యలకు ఆత్మహత్యలకు
పాల్పడి తమ సంతానాన్ని
హతమార్చడం అనాదాలుగా
మార్చే ప్రమాధకర ధోరణులు
సమాజంలో ప్రభలడం శోచనీయం
ఆధునికత పేరున నాగరికత
మోజులో మానవులు
బాధ్యతలను మరుస్తున్నారు
బంధాలను వీడుతున్నారు
అహంకారం ఆధిపత్య వాదం
రాజ్యమేలి పెళ్లి చేసుకున్న
జంటలు ఘర్షణ పడి
విడిపోతున్నాయి
జీవితాంతం ఒకరికి ఒకరు తోడు
నీడగా ఉంటామని ప్రమాణం
చేసిన వధూవరులు మరుక్షణమే
నీకు నువ్వే నాకు నేనే
ఎవరికి వారే యమునా తీరే
అనే నయా జీవితాన్ని
కోరుకోవడం సామాజిక
సమస్యగా పరిణమించింది
నీవు ఉంటే ఒక లాగా లేకుంటే
మరో లాగా మాట్లాడే మనుషులకై
ఆరాటం ఎందుకు?
అవసరానికి వాడుకునే
నకిలి బంధాల కోసం
ఆత్మగౌరవాన్ని వీడి
ఆరాటపడడం ఎందుకు?
పలకరించని పెదవుల
కోసంపదే పదే వెతుకకు
పట్టించుకోని మనుషుల
కోసం ప్రాధేయపడకు
మిమ్మల్ని కోల్పోవడానికి సిద్ధంగా
ఉన్న వారి వెనుక పడటం ఆపేసిన
మరుక్షణంలోనే మీ జీవితం
ప్రశాంతంగా మారుతుంది
మొదట్లో కొంత ఒంటరి తనం
అనిపించినప్పటికీ మిమ్మల్ని
పట్టించుకోమని ఇతరులను
బతిమాలడం కోసం
వృధాచేసిన
శక్తి క్రమంగా మీకే
అర్థమౌతుంది
ఎవరో నిన్ను గుర్తించాలని
నిన్ను నువ్వు తక్కువ చేసుకోకు
ఆత్మన్యూనతను విడనాడు
ఆత్మగౌరవంతో బతుకు
ఎదుటి వారి నిర్లక్ష్యానికి
నీ ప్రశాంతతను బలిచేయకు
మారుతున్న సమాజంలో
నీకంటూ ఒక లోకముంది
ప్రేమించే నీ హృదయానికి
అర్థం పరమార్థం ఇంకొకటి
ఉంటుందిఈ జీవితాన్ని మళ్ళీ
జీవించడానికి ఇంకో
అవకాశం రాదు ఉన్నది ఒక్క
జీవితమే మనస్పూర్తిగా
ప్రేమించండి నచ్చినట్లు
జీవించండిమీ జీవితాన్ని మీకు
కావలసిన రీతిలో
మలచుకుంటూ శక్తి
వంచన లేకుండా శ్రమించండి
విజయాల సంతోషాన్నిమీ కళ్ళముందే ఆస్వాదించండినిన్ను
కాదన్న వారిని వదిలేసి
ముందుకు సాగిపో నిజమైన
సంతోషాన్ని నీలోనే వెతుక్కోనీ జీవితానికి నీవే రాజువుఅలల
లాంటి ఆలోచనలనుఅదుపులో ఉంచుకోఅందమైన జీవితాన్ని
ప్రశాంతంగా గడుపుకోనిన్ను నీవు తక్కువ అంచనా
వేసుకోవడమే ప్రపంచంలో అన్నిటి కంటే పెద్ద పాపం.
నీ ప్రశాంతకు నీగౌరవానికి నువ్వె బాధ్యుడివి. నిన్ను గుర్తించని
సమాజం కోసం కాకుండా నీలోని దైవత్వాన్ని
మేల్కొలిపి ధైర్యంగా ముందుకు సాగిపో.స్వామి
వివేకానందస్వామి వివేకానంద వ్యాఖ్యను స్ఫూర్తిగా తీసుకొని
పట్టించుకొని వారి కోసం పాకులాడక జీవితంలో ప్రశాంతతకై
సాగిపోవాలి.



**నేదునూరి కనకయ్య**
**రచయిత కాలమిస్ట్**
**అధ్యక్షులు**
**తెలంగాణ ఎకనామిక్**
**ఫోరం కరీంనగర్ 9440245771**

# ఆచంపల్లి గ్రామంలో ఓటర్ లిస్ట్ లొ పేర్ల సవరణ చేసుకోవాలి

**-సర్పంచ్ ఆరె తేజశ్రీ రాజశేఖర్ గౌడ్**



**చొప్పదండి,సెప్టెంబర్ 11:** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఆచంపల్లి గ్రామంలో సర్ ఓటర్ సమగ్ర సర్వేలో భాగంగా ఓటర్ లిస్టులోని పేర్ల సవరణ చేస్తున్నట్లు సర్పంచ్ ఆరె తేజశ్రీ రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ లిస్ట్ లోని పేర్ల సవరణ కొరకు సంబంధిత ఓటర్ల నుండి గుర్తింపు కార్డులను శుక్రవారం తీసుకోవడం జరిగిందని గ్రామస్తులు సవరణ కొరకు గుర్తింపు కార్డులు తీసుకొని గ్రామ పంచాయతీలో బి ఎల్ వోలకు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,సెక్రెటరీ పాలకవర్గం సభ్యులు, బి ఎల్ వో లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.